సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 17 మే 2024 పేజీలు 8


# ఎమర్జెన్సీ పంపింగ్ నిర్వహణ పనుల పరిశీలన

## సాఫీగా సాగుతున్న పంపింగ్ ప్రక్రియ

- అవసరమైతే రెండో దశకూ సిద్ధం
- ఈ వేసవిలో 580 ఎంజీడీల నీరు సరఫరా
- ఈ ఏడాది 20 ఎంజీడీల అదనపు నీటి సరఫరా
- శరవేగంగా సుంకిశాల ప్రాజెక్టు పనులు ఎండీ సుదర్శన్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నాగార్జున సాగర్ లో నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ పంపింగ్ పనుల్ని జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి సందర్శించారు. జలమండలి ఉన్నతాధికారులతో కలిసి నాగార్జున సాగర్ ను ఆయన గురువారం సందర్శించి ఎమర్జెన్సీ పంపింగ్ పనులు పరిశీలించారు. ఎండీ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగర వాసులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా నాగార్జున సాగర్ జలాశయం నుంచి ఎమర్జెన్సీ పంపింగ్ చేస్తున్నామన్నారు. పంపింగ్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనసాగుతుందని పేర్కొన్నారు. సాగర్ లో నీటి మట్టం స్థాయి ఇంకా తగ్గితే, రెండో దశ పంపింగ్ ఏర్పాటు చేసి దాని ద్వారా తాగునీరు అందిస్తామని వివరించారు. నీటిలో సబ్ మెర్సబుల్ పంపుల ద్వారా నీటి సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు. అందుకు సంబందించిన ఏర్పాట్లను ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. జలమండలి పరిధి ఓఆర్ఆర్ వరకు విస్తరించడంతో తాగునీటి సరఫరా కూడా పెరిగిందని ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ నగరానికి ఈ వేసవిలో 580 ఎంజీడీల నీటి సరఫరా చేసినట్లు వెల్లడించారు. వివిధ సోర్సుల నుంచి గతేడాది కంటే 20 ఎంజీడీలు అదనపు నీటిని నగర వాసులకు అందించామన్నారు. ఇప్పటి వరకు ఇదే అత్యధిక సరఫరా అని వివరించారు. సుంకిశాల ప్రాజెక్టు సందర్శన అనంతరం ఎండీ సుదర్శన్ రెడ్డి సుంకిశాల ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు పురోగతిని అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు పైపు లైన్ పనుల్ని ఎండీ పరిశీలించారు. ప్రస్తుతం సివిల్, టన్నెల్, ఎలక్ట్రికల్, పైపు లైన్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వీటిలో టన్నెల్, ఎలక్ట్రికల్ పనులు తుది దశకు చేరుకున్నాయని.. సివిల్ వర్క్స్ ఇంకా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసి ఈ సెప్టెంబరు వరకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణంగా నాగార్జున సాగర్ రిజర్వాయర్ లో డెడ్ స్టోరేజీలో 25.941 టీఎంసీలు, 510 అడుగుల నీరు ఉన్నంత వరకు వాడుకునే వెసులుబాటు ఉంటుంది. వేసవిలోనూ తాగునీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం సుంకిశాల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. నాగార్జున సాగర్ లో జలాలు డెడ్ స్టోరేజికి పడిపోయినా.. ఈ ప్రాజెక్టు ద్వారా నగరానికి తాగునీరు అందించవచ్చు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, ట్రాన్స్ మిషన్ సీజీఎం దశరథ్ రెడ్డి, జీఎం శ్రీధర్ రెడ్డి, ప్రాజెక్టు, ట్రాన్స్ మిషన్ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు భక్తిభావంతో ఉంటూ, దేవాలయాల అభివృాఎద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం 12వ డివిజన్ నాయకులు, స్థానిక డివిజన్ ఆయా కాలనీ వాసులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 శ్రీ పంచముఖ

మిగతా 6లో

# 30 మందికి ఇంకుడు గుంతల నిర్మాణంపై శిక్షణ

**జలమండలి ఇంకుడు గుంతల నిర్మాణంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం**



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): పలువురు నగర వాసులు, ప్లంబర్లకు ఇంకుడు గుంతలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం జలమండలి నిర్వహించింది. జూబ్లీహిల్స్ లోని రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్కులో గురువారం ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది.ఇంకుడు గుంతల నిర్మాణంపై జలమండలి గత నెలలో 3 రోజుల పాటు శిక్షణ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే.. అప్పుడు వీలుకాని వారు.. ఆన్ లైన్ లో నమోదు చేసుకున్నారు. వీరిలో 30 మంది ఉండగా, వీరందరికి ఇవాళ శిక్షణ ఇచ్చారు. ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాలా సత్యనారయణ మాట్లాడుతూ.. జలమండలి, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, సీడీఎంఏ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గత నెలలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు శిక్షణ పొందారని.. వారంతా ఇప్పటికే పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు కూడా చేపడుతున్నారని పేరొన్నారు. గతంలో పేరు నమోదు చేసుకోని వారు ఇప్పుడు శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వారికి ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రాముఖ్యం, విలువను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించామన్నారు. ప్లంబర్లు అంతా.. భవిష్యత్తులో పనికి వెళ్లిన సమయంలో .. అక్కడ ఇంకుడు గుంత లేకపోతే, ముందుగా దాని గురించి చెప్పిన తర్వాతే పని చేస్తామని ప్రతిజ్ఞ చేసినట్లు పేర్కొన్నారు.

# కోఠిలో డెంగ్యూ జ్వరంపై అవగాహన ర్యాలీ

**వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ డెంగ్యూ డే**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జాతీయ డెంగ్యూ డే సందర్భంగా కోఠి లోని రీజనల్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్ (ఆర్ హెచ్ ఎఫ్ డబ్ల్యూ టీ సి) ఆధ్వర్యంలో వైద్యాధికారులు అవగాహన ర్యాలీని నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డెంగ్యూ జ్వరం దోమ వల్ల వస్తుందని అన్నారు. ప్రమాదకర జ్వరాల్లో ఇది ఒకటని తెలిపారు. 2010 నుంచి ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ జ్వరాన్ని బ్రోకెన్ బోన్ ఫీవర్ అని కూడా పిలుస్తారని చెప్పారు. ఈ జ్వరం సోకితే తీవ్రమైన కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, తలనొప్పి, వాంతులు, వికారం, చిగుళ్లలో రక్తస్రవం, చర్మంపై దద్దుర్లు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. కనుక ప్రజలు అప్రమత్తంగా ఉంటూ దోమల నియంత్రణ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి ,డిపిఎమ్ఓ వాసిరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి ,హెల్త్ అసిస్టెంట్ సునీల్ రెడ్డి, నర్సు బాయ్, రామలక్ష్మి, విజయమ్మ , ఏఎన్ఎం, ఆశ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
శుక్రవారం 17, మే 2024

# శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలి



జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 118 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేస్తున్నట్లు ఆయన అన్నారు. 142 మంది పివోలు, 142 మంది ఏపీవోలు, 284 మంది ఓపిఓ లు అవసరం ఉన్నట్లు, ఈ దిశగా సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను పోలింగ్ విధులకు నియమించాలన్నారు. పోలింగ్ సిబ్బంది కి శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఏఆర్వో లతో సమావేశమై ఏర్పాట్ల గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్నందున ఏ దశలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 83879 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదుకాగా, ఇందులో 50676 మంది పురుషులు, 33199 మంది మహిళలు, 4 గురు ట్రాన్సజెండర్లు ఉన్నారన్నారు. రిజర్వ్ తో కలుపుకొని 129 బ్యాలెట్ బాక్సులు అవసరం ఉందని ఆయన తెలిపారు. 15 ఫ్లయింగ్ స్క్వాడ్, 24 ఎంసిసి, 24 ప్రత్యేక వీడియో బృందాల ఏర్పాటుచేసి, నిఘా పకడ్బందీగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు సందర్శన చేసి, వసతుల కల్పన చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల తనిఖీకి బృందం పోలీస్ గార్డ్ తో వెళ్లి తీసుకొని రావాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఎంతో ముఖ్యమని, ఓటరుకు తమ ఓటుహక్కు ఎక్కడ ఉందో తెలియాలని, కావున 100 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, రిసిప్షన్ కేంద్రం నల్గొండలో వుండనున్నట్లు ఆయన అన్నారు. రూట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేసి, రవాణా ప్రణాళికా చేయాలన్నారు. బందోబస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఎస్డీసి రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్ లు మదన్ గోపాల్, రాంబాబు, సత్యనారాయణ, ఎంవిఐ వెంకటరమణ, ఎస్బి ఇన్స్పెక్టర్ సతీష్, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాం ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఖమ్మం రూరల్ లో మంత్రి పొంగులేటి పర్యటన వాయిదా

ఖమ్మం : ఖమ్మం రూరల్ మండలంలో ఈరోజు జరగాల్సిన తెలంగాణ రెవన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి పర్యటన వాయిదా పడింది. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ సంబంధిత కార్యాకలాపాల్లో బిజీబిజీగా ఉన్నందువల్ల పర్యటనను వాయిదా వేసినట్లు తెలిపారు. త్వరలోనే తదుపరి పర్యటన వివరాలు వెల్లడిస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## గడ్డి మందు కొట్టిన పెసరుతిని 80 మూగజీవాలు మృతి

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామానికి చెందిన కొమరయ్య, గాలయ్య, లింగయ్య, నరేస్ లు గొర్రెలను మేపటానికి. కూసుమంచి మండలంలోని లాల్ సింగ్ తండా గ్రామానికి గొర్రెలను తోలుకొని వెళ్లారు ఆ గ్రామంలో గడ్డి మందు కొట్టిన పెసరలు తిని దాదాపు 80 గొర్రెలు మృతి చెందాయి . గురువారం గొర్రెల యజమానులు మాట్లాడుతూ గ్రామంలో రోజు మాదిరే గొర్రెలు మేపేందుకు కాపర్లు జీవాలను తీసుకుని పొలాలకు వెళ్లమని అక్కడ కొంతమంది రైతులు పొలాలాలొ పెసరుకు కు గడ్డి మందు కొట్టడంతో. అది తెలియక కాపర్లు గొర్రెలను మేపడంతో ఆ పెసరు ను తిన్న గొర్రెలు తీవ్ర అస్వస్థతకు గురై పొలాలల్లోనే మృత్యువాత పడ్డాయని పేదలైన బయన్న, కొమరయ్య, గాలయ్య, లింగయ్య, నరేస్ లు తీవ్రంగా నష్టపోయినారు వెంటనే స్థానిక శాసనసభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు స్పందించి బాధితులని తక్షణమే ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కోరుతున్నది.నష్టపోయిన గొర్రెల విలువ దాదాపు 10 నుండి 15 లక్షల నష్టం జరిగిందని ఈ నష్టన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే గొర్రెల కాపరులకు అందించాలని ప్రభుత్వాన్ని వారు వేడుకుంటున్నారు

## ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు

### ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....గురువారం రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. పెనుబల్లి మండలం రామచంద్రావు బంజర్ గ్రామానికి చెందిన మరకాల వెంకటేశ్వరావు, ధన లక్ష్మి భార్య భర్తలుబైక్ పై చంద్రుగొండ నుండి రామచంద్ర రావు బంజర్ స్వగ్రామం వస్తుండగా పెనుబల్లి మండలం ఎడ్ల బంజర్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై అడ్డువచ్చిన గేదెను ఢీ కొనడంతో ధనలక్ష్మికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బైక్ పై ప్రయాణిస్తున్న భర్త వెంకటేశ్వరరావు, చిన్న బాలుడికి ఎటువంటి గాయాలు కాలేదు.

## జి.ఎం అంకుల్ ప్లీజ్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** జిఎం అంకుల్ ప్లీజ్ మా లారీలకు లోడింగ్ ఇచ్చి ఆదుకోండి,మా చదువులు మీ పైనే ఆదారపడి ఉన్నాయని,మా కడుపులు కొట్టకండని లారీ యజమానుల పిల్లలు వినూత్న రీతిలో గురువారం జి.ఎం కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతూ బైఠాయించారు.మా నాన్న , తాతలు లారీల రవాణా రంగములో స్థిరపడి మీ ఆద్వర్యంలో 'బొగ్గు' గనుల నుండి ఇతర ప్రదేశములలోని ఫ్యాక్టరీలకు బొగ్గు రవాణా చేస్తూ, చాలీ చాలని బ్రతుకులతో కుటుంబములను పోషిస్తూ, మా గురించి, మా భవిష్యత్ గురించి కష్టపడుతున్నారని,జూన్ మొదటి వారం నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపద్యంలో మా ఫీజులకు, డ్రస్ లకు, పుస్తకాలు కొనుటకు ఆర్దిక పరిస్థితి సహకరించక ఇంటి వద్ద దుగులుగా ఉండటమే కాకుండా,సరైన నిద్ర కూడా పోకుండా ఆలోచిస్తూ, అనారోగ్యము పాలవుచున్నారని,కుటుంబ కష్టాల గురించి మమ్మి,డాడీలు మాట్లాడుతుంటే విని తట్టుకోలేకపోతున్నాని, పిల్లలను ఎలా చదివించాలని మదన పడుచున్నారని.మా కుటుంబాలకు వేరే ఆదాయ వనరులు లేవని దయచేసి మా కష్టాలను గుర్తించి, మమ్ములను మీ పిల్లలుగా భావించి, మా కుటుంబములకు జీవనాధారమైన 'బొగ్గు రవాణా'ను కల్పించి, మా భవిష్యత్తుకు తమవంతు సహకారం అందిస్తారని ప్రార్ధించుచున్నామని జి.ఎంను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొండపల్లి రమేష్ రెడ్డి,సెక్రటరీ కీజర్,విశ్వనాథం,పిఎల్ ప్రసాద్,నజీర్,లియాఖత్,కోటిరెడ్డి,ఎస్కే రహీం,చెన్నాచారి,విజయ్ కుమార్,రహమాన్, ఐ.శ్రీనివాసరావు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## రాయలకు ఘన నివాళి

### పాడేమోసిన వద్దిరాజు,నామ

### నివాళులర్పించిన పలువురు రాజకీయ ప్రముఖులు



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- అశేష జనవాహిని నడుమ మాజీ డిసిఎమ్ఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు మంగళవారం ఆయన స్వగ్రామం పాత మిట్టపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ ఖమ్మం లోకసభ నియోజకవర్గ అభ్యర్థి నామ నాగేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి రాయల శేషగిరిరావు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడైన శేషగిరిరావు అనారోగ్యానికి గురై సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే.స్వగ్రామం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కొత్త మిట్టపల్లికి భౌతికకాయాన్ని తరలించగా గురువారం ఉదయం ఎంపీలు రవిచంద్ర,నాగేశ్వరరావులు సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారు శేషగిరిరావు అంతిమయాత్రలో పాల్గొని పాడే మోసి నివాళు లర్పించారు.భార్య పద్మావతి,కుమారులు రఘు, రేవంత్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## నిల్వ చేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న అధికారులు



దీనిపై సివిల్ సప్లై అధికారులు సమగ్ర విచారణ జరిపించి ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు గ్రామస్తులు చెప్పిన సమాచారం ప్రకారం ఎర్రగడ్డ గ్రామంలో ప్రతినెల ఇలాగే రేషన్ బియ్యం అక్రమ దందా పెద్ద ఎత్తునజరుగుతున్నది ఈ వ్యవహారంలో మధ్య దళారులు, రైస్‌మిల్లర్ల కు చేతులు మారుతుండడంతో ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లుతున్నది. ప్రతి నెలా 5 నుంచి 20వ తేదీ వరకు రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నా కూడా ఎవరూ కూడా పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి.



## 2 గంటలు విద్యుత్ అంతరాయం : ఏఈ

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కొల్లూరు సబ్ స్టేషను33/11కేవి లైను పోమాల సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యూత్ అధికారుల సూచనల మేరకు నేడు బాలానగర్  నుంచి వచ్చే 33 /11కేవి లైను ఉదయం 9 గంటల నుండి 11గంటల వరకు వరకు లైను మరమ్మత్తులు జరుగుతున్నాయి నవాబ్‌పేట విద్యుత్ ఏఈ సూచించారు. కొల్లూరు సబ్ స్టేషన్  పరిధిలో ఉండే గ్రామాలు కొల్లూరు. కేశరావ్ పల్లి. బటోనిపల్లి తాండ సత్రోనిపల్లి తాండ. చౌడూరు. రంగంపల్లి. దేపల్లి. కాకర్జల్ తాండ. జంగమాయిపల్లి. పోమల్ సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలు అయిన పోమల్. కామారం. పుటోనిపల్లి. అమ్మాపూర్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం ఉంటుంది అని విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించాలని కోరారు.

## ముమ్మరంగా అడ్మిషన్ డ్రైవ్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సురేందర్ రెడ్డి ఆదేశాల మేరకు అధ్యాపకులు ముమ్మురంగా అడ్మిషన్ డ్రైవ్ లో పాల్గొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని సిలార్ పల్లి గ్రామంలో పదవ తరగతి పాసైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్య కోసం కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ కావాలని విజ్ఞప్తి చేశారు, విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపోందిచడంతో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకింగులతో మంచి ఫలితాలు సాధించారని సీనియర్ అధ్యాపకులు సదానందం గౌడ్ తెలిపారు, ఉచిత పుస్తకాలు, స్టడీఅవర్స్ నిర్వహణ, ఎంసెట్ ఫ్రీ కోచింగ్, మలబార్ గోల్డ్ ట్రస్టు ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని సదానందం గౌడు పేర్కొన్నారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు కళాశాలలో చేరాలని కోరారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణు, మల్లేష్, శ్రీనివాస్, భీమేశ్, రాజేష్, బాల్ రాజ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నవాబ్‌పేట మండల కేంద్రంలో డాక్టర్ నరేష్ చంద్ర ఆధ్వర్యంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే సిబ్బంది మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పనిచేసే ఆశా కార్యకర్తలతో కలిసి భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డెంగ్యూ వ్యాధి నివారణకు సంబంధించిన నినాదాలు చేస్తూ డెంగ్యూ వ్యాధి నివారణ చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ చంద్ర మాట్లాడుతూ వ్యాధి నివారణకు సంబంధించిన చర్యలు, సంక్రమణ, లక్షణాలు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలి అని, నివారణ చర్యల్లో భాగంగా వ్యక్తి గతంగా సామాజిక పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శరభ లింగం, రాఘవేందర్, అవినాష్, వినోద్, రాములు వాహబ్, పుష్ప,రంజిత, ఇందిరమ్మ రాములమ్మ కృష్ణవేణి శకుంతల బాలమ్మ, కలమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆటో బోల్తా10 మందికి గాయాలు



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా అయిజ మున్సిపాలిటీ సమీపం గద్వాల రోడ్డులో కట్టకింద తిమ్మప్ప స్వామి గుడి దగ్గర కూలీలతో వెళుతున్న వెంకటేష్  ట్రాలీ ఆటో బోల్తా పడి 8 నుంచి 10 మంది కూలీలకు  తీవ్ర గాయాలు ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే  కట్ట కింద తిమ్మప్ప గుడి దగ్గర ఉన్న ఎల్ల స్వామి పొలానికి ట్రాలీ ఆటోలో కూలీలుగా వెళ్లారు ఈ క్రమంలో వేగంగా వెళుతున్న ట్రాలీ ఆటో అదుపుతప్పి ప్రమాదం సంభవించింది ప్రమాదం జరిగిన వారిని స్థానిక బ్రహ్మ రెడ్డి  హాస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించారు తీవ్రగాయాలైన వారిని హుటాహుటిన కర్నూల్ హాస్పిటల్ తరలించారు. ఈ విషయం తెలిసిన అయిజ ఎస్ఐ విజయభాస్కర్, పోలీసులు సంఘటన స్థలానికి పంపించారు. కూలీలు వల్లూరు పేట, మ్యాకలపేట, చెందినవారని పోలీసులు తెలిపారు.

# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు, తస్మాత్ జాగ్రత్త

### - లోన్ ఆప్స్ ద్వారా అప్పు...మీ ప్రాణాలకు ముప్పు - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

### - సైబర్ నేరగాళ్లు డబ్బు దోచేస్తే టోల్ ఫ్రీ 1930కి లేదా డయల్ 100కి కాల్ చేయండి

**నారాయణపేట, మేజర్ న్యూస్:** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు.  ప్రస్తుతము అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడం జరుగుతుందని అవి అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోకండి, మీరు పెట్టుబడి పెట్టండి మరియు మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించండి. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చెప్తే నమ్మకండి అది సైబర్ మోసం అని గ్రహించండి.  ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారు తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికావేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి మరియు 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నేరగాళ్లు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. తెలియని నెంబర్ నుంచి వాట్సాప్ లో కానీ ఇంస్టాగ్రామ్ లో కానీ ఫేస్బుక్లో కానీ వీడియో కాల్ చేసి ఫోటో లను న్యూడ్ ఫోటో లుగా మార్ఫింగ్ చేసి మీ బంధువులకి ఫోన్ చేస్తాము ,ఫోటోలు పంపిస్తాం ,యు ట్యూబ్ లో అప్లోడ్ చేస్తాం అంటూ ఇబ్బంది పెడుతున్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చిందనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని, సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ప్రజలు మీరు జాగ్రత్తగా ఉండండి తోటి వారిని సైబర్ నేరాల బారిన పడకుండా వారికి అవగాహన కల్పించండి అని ఎస్పీ  కోరారు.

## జాతీయ డెంగ్యూ నియంత్రణ దినోత్సవము అవగాహన ర్యాలీ నిర్వహించిన వైద్యులు

### - జెండా ఊపి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి




**నారాయణపేట, మేజర్ న్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రంలో గురువారం నాడు జాతీయ డెంగ్యూ నియంత్రణ దినోత్సవము పురస్కరించుకొని నారాయణపేట పట్టణం ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం నుండి అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి  జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఇట్టి ర్యాలీలో సిబ్బంది నినాదాలతో సావర్కర్ చౌరస్తాకు చేరుకోవడం జరిగింది. ముందుగా  డిఎంహెచ్ఓ సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాది “ఏడిస్ ఈజిట్కప్టై” ఆడదోమ కుట్టడం వలన ఈ వ్యాది వస్తుందని, ఈ వ్యాధిని నివారించాలంటే ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని, దోమలు పుట్టకుండా-కుట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు..ప్రతి ఒక్కరు నీటి పాత్రలపై మూతలు పెట్టడం వల్ల కోమల వృద్ధిని అరికట్టవచ్చని, అదే విధంగా ప్రతి ఆశ కార్యకర్త, ఆరోగ్య సిబ్బంది తమ వంతుగా దోమలు వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, మెదడు వ్యావు, ఫైలేరియా మొదలగు వ్యాధులపై ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాఘువేంద్రరెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధికి నిర్ధారణ పరీక్ష, చికిత్స అస్పత్రులలో ఉందని తెలిపారు. డెంగ్యూ కారక దోమలు పగటిపూట మాత్రమే కుట్టు తాయని, డెంగ్యూ యొక్క లక్షణాలు తీవ్ర జ్వరం, శరీరంపై దద్దుర్లు, తలనొప్పి, కండరాలు కీళ్ళ నొప్పులు, ఆకలి మందగించడం, రక్తశ్రవం లాంటి లక్షణాలు వుంటాయని తెలిపారు. అదే విధంగా ర్యాలీలో భాగంగా డెంగ్యూ వ్యాధి నియంత్రణకై సబ్ యూనిట్ అధికారి అశోక్ కుమార్ అందరి ద్వారా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ ఎన్.శైలజ డిఐఓ, డాక్టర్ సాయిరాం పిఓ(టి. బి), భిక్షపతి డిపిఓ, వైద్యాధికారులు- డాక్టర్ బాలాజీరావు, నర్సింహారావు, ఎమ్ ఎల్ హెచ్ పిలు - శృతి, నవ్యదీప్తి, చందన, ఎంపిహెచ్ఈలు- విజయ్ ప్రకాష్, గోవింద్ రాజ్, ఎంపీహెచ్ఎస్  తచితా రాణి, యాదమ్మ, గౌతమ్ రెడ్డి, శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్లు గోవిందరావు, బుగ్గేశ్వర్, శివ శేషమ్మ, జయంతి పుష్ప పుష్పలత రామేశ్వరి సరస్వతి, ల్యాబ్ టెక్నీషియన్స్ శివకుమార్, నరేష్ ఆశకార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## తడుస్తున్న వరి ధాన్యాన్ని చూసి రైతుకు సాయం చేసిన యువకులు



**నవాబ్ పేట మేజర్ న్యూస్..** తడుస్తున్న వరి ధాన్యాన్ని రోడ్డు మార్గంలో వెల్తున్న యువకులు చూసి రైతుకు సాయం చేసి అదే వర్షంలో రైతులకు అండగా నిలిచి పలువురి ప్రశంసలను అందుకున్నారు.నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లావుడియా ప్రేమ్ కుమార్ నాయక్ తన స్నేహితులు హరి నాయక్ చందర్ నాయక్ లక్ష్మణ్ నాయక్ సామ్య నాయక్ వినోద్ నాయక్ అరుణ్ నాయక్ లు కలిసి గురువారం జడ్చర్ల నుండి గుబ్బడిగుచ్చ తండాకు ప్రయాణం చేస్తున్న క్రమంలో రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామంలో అప్పుడే కురిసిన వర్షంలో చెన్నె వెల్లి గ్రామ రైతు పొనుగంటి శంకర్ అనే రైతుకి రోడ్ మీద ఆరబెట్టిన వరి ధాన్యం తడుస్తుండగా అదే వర్షంలో తడుస్తున్న వరిని చూసి రైతులకు అండగా అక్కడి నుండే ప్రయాణిస్తున్న ప్రేమ్ కుమార్ తో పాటు తన స్నేహితులు కలిసి అక్కడే వారి వాహనం ఆపి రైతుల వరి దగ్గరకి చేసి ప్లాస్టిక్ కవర్ ను కప్పి వారికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా చెన్నవెళ్ళి రైతు పోనీగంటి శంకర్ వారికి ఆనంద భాష్పలతో ధన్యవాదాలు తెలియజేశారు.

## జాతీయ డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం వైద్యాధికారి డాక్టర్ శివకాంత్ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవం డెంగ్యూ నివారణ అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకాంత్ మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యంతో -డెంగ్యూ వ్యాధిని నివారిద్దామని నినాదంతో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలన్నారు డెంగ్యూ వ్యాధి రాకుండా ప్రతి ఒక్కరు దోమతెరలు వాడాలని సూచించారు రానున్న వర్షాకాలం లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు ఇంటి ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారానికి ఒక రోజు డ్రై డే నిర్వహించాలని సూచించారు.  ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ రాము సూపర్వైజర్ మరియమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 18 నుండి తెలంగాణ రాష్ట్ర సాధకుల డాక్యుమెంటరీ ప్రారంభం

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ వెల్లడి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియ చెయడం కోసం ఈ నెల 18 నుంచి తెలంగాణ రాష్ట్ర సాధకుల డాక్యుమెంటరీ నీ ప్రారంభిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డాక్టర్ సీమ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర సాధకుల డాక్యుమెంటరీని 30 జిల్లాలలో ఉన్న ఉద్యమకారులను సంప్రదించి వారి పోరాటాలను చిత్రీకరిస్తామని చెప్పారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యమకారులకు ఇస్తానన్న పెన్షన్, 120 గజాల స్థల హామీని కూడా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల 2 నాటికి రాష్ట్రం ఏర్పాటయి దశాబ్దం అవుతున్నందున, ఈ ఉత్సవాలను తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సాధన ఉత్సవాలుగా జరపాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సొంత రాష్ట్రంలో సైతం రోజురోజుకు పెరిగిపోతున్న సీమాంధ్ర కార్పోరేట్ వర్గాలు, మార్వాడీల ఆధిపత్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఉద్యమకారుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు పి జ్యోతి రెడ్డి, కన్వీనర్లు బాలయ్య ,వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు వీరస్వామి, విష్ణువర్ధన్ ,కోశాధికారి జంగా సుదర్శన్, నరేందర్ గౌడ్ ,మహేశ్వర్ రెడ్డి, రాంబాబు, సందీప్, గగన్ కుమార్, ఇంద్ర కుమార్ ,యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రాన్యూల్స్' త్రైమాసిక ఫలితాలు విడుదల



హైదరాబాద్, మే 2024: వర్టికల్లీ ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ కంపెనీ 'గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్' మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం, ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. క్యూ4ఎఫ్వై24 కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం 11,758 మిలియన్లు, ఇది రెండు శాతం క్షీణించింది. జీపీఐ తయారీ ఉత్పత్తులు 41 శాతం పెరిగాయి. ఉత్తర అమెరికా నుంచి రాబడి వాటా క్యూ4 ఎఫ్వై23లో 58 శాతం నుంచి క్యూ4 ఎఫ్వై24లో 70 శాతం పెరిగింది. పారా ఏపీఐ విక్రయాల పరిమాణం, ధరలో క్షీణత ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్స్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐ), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియట్స్ (పీఎఫ్ఐ), ఫినిష్డ్ డోసేజ్లు క్యూ4ఎఫ్వై24కి వరుసగా 14 శాతం, 13 శాతం, 73 శాతం కార్యకలాపాల ద్వారా రాబడిని అందించాయి. ఆర్వోసీఈ 21.2 శాతం సంవత్సరంతో పోలిస్తే 16.5 శాతం వద్ద ఉంది. నికర రుణం రూ. 8,421 మిలియన్లు, ఈబీఐటీడీఏ నికర రుణం 0.98 వద్ద ఉంది. ఈ సందర్భంగా గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృాఎష్ణ ప్రసాద్ చిగురుపాటి మాట్లాడుతూ క్యూ4, పూర్తి సంవత్సరానికి స్థూల మార్జిన్‌లో బలమైన పెరుగుదలను కలిగి ఉన్నామన్నారు. యూఎస్, యూరప్ నుంచి వస్తున్న ఫార్ములేషన్ షేర్లలో నిరంతర వృాఎద్ధి మా ప్రపంచ విస్తరణ వ్యూహంలో ఒక భాగం అన్నారు. కొత్త ఉత్పత్తుల నుంచి అధిక సహకారం, సైబర్ సంఘటన, తక్కువ పారాసెటమాల్ డిమాండ్ కారణంగా ఆర్థిక సంవత్సరం సంఖ్యలు అంచనాల కంటే తక్కువగా ఉన్నాయన్నారు. భవిష్యత్తు వ్యూహాలు అమలుపై సంతోషంగా ఉన్నామని తెలిపారు. **గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ గురించి...** (బీఎస్ఈ: 532482, ఎన్ఎస్ఈ: గ్రాన్యూల్స్) గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్, 1991లో స్థాపించబడింది. హైదరాబాదులో ప్రధాన కార్యాలయం కలదు. వేగంగా అభివృాఎద్ధి చెందుతున్న భారతీయ ఔషధ సంస్థ. అత్యుత్తమ సౌకర్యాలు, కార్యాచరణ నైపుణ్యం, నాణ్యత, కస్టమర్ సేవలకు నిబద్ధతతో ఉంది. యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (ఏపీఐలు), ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్ ఇంటర్మీడియేట్స్ (పీఎఫ్ఐలు), ఫినిష్డ్ డోసేజ్లు (ఎఫ్డీలు) నుంచి మొత్తం వాల్యూ చైన్ తయారీలో ఉన్న ప్రపంచంలోని కొన్ని ఔషధ కంపెనీలలో మేము కూడా ఉన్నాం. మా ఉత్పత్తులు భారతదేశం, యూఎస్, యూకే అంతటా కార్యాలయాలతో 80 పైగా దేశాలకు విస్తరించి ఉంది. నియంత్రిత పాక్షిక నియంత్రిత మార్కెట్‌లలోని 300పైగా వినియోగదారులకు పంపిణీ చేయబడుతున్నాయి. కంపెనీకి పది తయారీ కేంద్రాలు ఉండగా వాటిలో ఎనిమిది భారతదేశంలో ఉన్నాయి. యూఎస్ఏలో రెండు ఉన్నాయి. యూఎస్ ఎఫ్డీఏ, ఈడీక్యూఎం, ఈయూ జీఎంపీ,సీవోఎఫ్ఈపీఆర్ఐఎస్, డబ్ల్యుహెచ్వో జీఎంపీ, టీజీఏ, కే ఎఫ్డీఏ, డీఈఏ, ఎంసీసీ, హలాల్ నుంచి రెగ్యులేటరీ ఆమోదాలను కలిగి ఉంది. సేఫ్ హార్బర్: ఈ డాక్యుమెంట్ విడుదల తేదీ నాటికి కంపెనీ కార్యకలాపాలపై సాధారణ నేపథ్య సమాచారాన్ని అందించడమే ఉద్దేశం. ఇక్కడ ఉన్న సమాచారం సాధారణ సమాచార ప్రయోజనాల కోసం, అంచనాల ఆధారంగా ఉంటుంది. పెట్టుబడిదారులు కంపెనీ షేర్లను సబ్‌స్క్రయిబ్ / కొనుగోలు చేయాలనే సిఫార్సుగా పరిగణించరాదు. కంపెనీ ఎటువంటి ప్రాతినిధ్యాన్ని లేదా వారంటీని ఇవ్వదు. ఇక్కడ ఉన్న ఏదైనా సమాచారం న్యాయమైన, లేదా కచ్చితత్వానికి సంబంధించి ఎటువంటి బాధ్యత లేదా బాధ్యతను అంగీకరించదు. ఈ విడుదలలో నిర్దిష్ట 'ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్మెంట్' ఉండవచ్చు. ఈ స్టేట్‌మెంట్‌లు అంచనాలపై ఆధారపడి ఉంటాయి, ఇవి రిస్క్‌లు, అనిశ్చితులకు లోబడి ఉంటాయి. ఇవి వాస్తవ ఫలితాలు ప్రకటనలకు భిన్నంగా ఉంటాయి. వాస్తవ ఫలితాలు మా అంచనాలకు భిన్నంగా ఉండడానికి కారణమయ్యే ముఖ్యమైన అంశాలు.. భారతదేశంలోని ఇతర సాధారణ ఆర్థిక, వ్యాపార పరిస్థితులు, మా వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేయగల సామర్థ్యం, మా పరిశోధన, అభివృాఎద్ధి ప్రయత్నాలు, వృాఎద్ధి, విస్తరణ ప్రణాళికలు సాంకేతిక మార్పులు, రూపాయి, ఇతర కరెన్సీల విలువ, భారతీయ,అంతర్జాతీయ వడ్డీ రేట్లలో మార్పులు, భారత, ప్రపంచ ఔషధ పరిశ్రమలకు వర్తించే చట్టాలు ల, నిబంధనలలో మార్పు, పెరుగుతున్న పోటీ, భారతదేశంలో లేదా మరేదైనా దేశంలో రాజకీయ పరిస్థితులలో మార్పులు, విదేశీ మార్పులు భారతదేశంలో మార్పిడి నియంత్రణ నిబంధనలు. ఏదైనా ఫార్వర్డ్ లుకింగ్ స్టేట్‌మెంట్‌లను అప్‌డేట్ చేయడానికి లేదా సవరించడానికి కంపెనీకి లేదా దాని డైరెక్టర్‌లకు, అనుబంధ సంస్థలు లేదా ఉద్యోగులకు ఎటువంటి బాధ్యత ఉండదు. పాఠకులు వారి స్వంత తీర్పును ఉపయోగించవచ్చు. ఇక్కడ అందించిన సమాచారం ఆధారంగా ఏదైనా విషయంపై నిర్ణయం తీసుకునే ముందు వారి సొంత గణనలను తయారు చేసుకోవాలని సూచించారు. గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ నుంచి ముందస్తు రాతపూర్వక అనుమతి లేకుండా ఈ విడుదలలో ఏ భాగాన్ని పునరుత్పత్తి, కోట్ లేదా సర్క్యులేట్ చేయకూడదు.

# భారతదేశం యొక్క అతిపెద్ద , విప్లవాత్మక జెన్ ఏఐ ప్లాట్‌ఫారమ్ హనూమాన్

## భారతదేశం నుండి ప్రపంచానికి, ఇప్పుడు 98 భాషలలో అందుబాటులో

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; దేశం యొక్క విభిన్న భాషా, సాంస్కృాఎతిక వారసత్వం పై ఆధారపడి ఎస్ఎంఎల్ ఇండియా, 3ఏఐ హోల్డింగ్ లిమిటెడ్ లు భారతదేశం కోసం జెన్ ఏఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి 12 భారతీయ భాషలతో సహా 98 అంతర్జాతీయ భాషలలో అత్యంత సరసమైన జెన్ ఏఐ ప్లాట్ఫారమ్ 'హనూమాన్'ని ప్రారంభించినట్లు ఈరోజు ప్రకటించాయి. జెన్ ఏఐ యొక్క శక్తిని మంచి కోసం ఉపయోగించాలనే వేదిక యొక్క నిబద్ధతను సూచిస్తూ భగవంతుడైన హనుమంతుని పేరు నుండి ఈ హనూమాన్ ఉద్భవించింది. హనూమాన్ను ఎస్ఎంఎల్ ఇండియా 3ఏఐ హోల్డింగ్ సంయుక్తంగా అభివృాఎద్ధి చేశాయి. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 200 మిలియన్ల వినియోగదారులను చేరుకోవాలని ఈ ప్లాట్ఫారమ్ లక్ష్యంగా పెట్టుకుంది. వెబ్, యాప్ లలో అందుబాటులో ఉన్న 12 భారతీయ భాషలలో హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, కన్నడ, ఒడియా, పంజాబీ, అస్సామీ, తమిళం, తెలుగు, మలయాళం, సింధీ ఉన్నాయి. అదనంగా, హనూమాన్ ఇంగ్లీష్, స్పానిష్, ఇటాలియన్, జర్మన్, జపనీస్, కొరియన్, ప్రపంచవ్యాప్తంగా 80 ఇతర భాషలతో సహా అనేక ప్రపంచ భాషలకు మద్దతు ఇస్తుంది. 3ఏఐ హోల్డింగ్ మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్ ప్రసాద్ మాట్లాడుతూ ఏఐ అనేది కొందరికి మాత్రమే కాకుండా, ప్రతి భారతీయుడికి అందుబాటులో ఉండే సాధనంగా నిర్ధారించడం మా లక్ష్యం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామ్యీకరించే ఈ నిబద్ధతను హనూమాన్ ప్రదర్శిస్తుంది. హనూమాన్ను ప్రత్యేకంగా నిలిపే అంశం ఏమిటంటే , ఇది భారతదేశంలో, భారతదేశం కోసం నిర్మించబడింది, భారతదేశంలో స్టోర్ (డేటా) చేయబడుతుంది. ఎస్ఎంఎల్ ఇండియాతో మా వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, మేము ఏఐ అందరికీ అందుబాటులో ఉంచనున్నాము. జెన్ ఏఐ తో వ్యక్తులను శక్తివంతం చేయడం ద్వారా, మేము ఆవిష్కరణకు అపూర్వమైన అవకాశాలను తెరువగలమని, తద్వారా దేశ వృాఎద్ధికి దోహదపడగలమని గట్టిగా నమ్ముతున్నాము అని అన్నారు. ఎస్ఎంఎల్ ఇండియా సహ-వ్యవస్థాపకుడు సీఈఓ డాక్టర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ, భారతదేశంలో ఏఐ ఆవిష్కరణ యొక్క కొత్త శకానికి హనూమాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మేము మొదటి సంవత్సరంలోనే 200 మిలియన్ల వినియోగదారుల జీవితాలను ప్రభావితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. 80% భారతీయులు ఇంగ్లీషును ఉపయోగించలేరు, అందువల్ల, భారతీయ భాషలకు మద్దతు ఇవ్వడానికి హనూమాన్ యొక్క సామర్థ్యాలు భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ జెన్ ఏఐ ని అందుబాటులోకి తెస్తాయి.

### 'తెలుగు ప్రముఖుల అభిమానిగా' మద్దాళి రఘురాం కవిత్వం ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో డా.మద్దాళి ఉషాగాయత్రికి ఘనసన్మానం జరిగింది. ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది. కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారాన్ని హంస పురస్కార గ్రహీత,నృత్యగురువు డా.మద్దాళి ఉషాగాయత్రి అందుకున్న సందర్భంగా ఈ సత్కారం జరిగింది.తెలుగు ప్రముఖుల అభిమానిగా-కవితాసంకలనం ఆవిష్కరణ జరిగింది. కిన్నెర కార్యదర్శి మద్దాళి రఘురామ్ ఈ కవిత్వాన్ని రచించారు. నంది అవార్డు గ్రహీత డి.సురేఖామూర్తి నిర్వహించిన లలిత సంగీత విభావరి అలరించింది.రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వీసీ ఆచార్య ఎన్.గోపీ,డా.వోలేటి పార్వతీశం, శైల జామిత్ర,టీబీవీ అయ్యవారు,,బీవీఎస్ఎస్ ప్రకాశరావు లు అతిథులుగా పాల్గొన్నారు. వీవీరాఘవరెడ్డి పాల్గొన్నారు.



హస్తినావురం డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యంచారికి తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు గౌరవ బిరుదు అందజేసి ఘనంగా సన్మానించారు... **కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్**

## రెక్కలు తొడిగి రెపరెపలాడే

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :స్వర విహారం కళా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గాయకులు శ్రీరామ్ ద్రోణం రాజు ఆద్వర్యం లో త్యాగరాయ గానసభలో సినీ సంగీత విభావరి జరిగింది.రెక్కలు తొడిగి రెపరెప లాడే -శీర్షికనగాయనీ గాయకులు తెలుగు హింది తమిళ సినీ గీతాలను ఆలపించారు.వెలవలపల్లి సీతారామ శాస్త్రి /కాకినాడ ను సత్కరించారు. తోట శ్రీ లక్ష్మి లక్ష్మీ శాంతి పి.రమా దేవి కల్పనా బాలాజీ శిరీష శ్రీలక్ష్మి ప్రదీప్ చంద్ర ఫణి ప్రకాష్ జాస్యుల రామకష్ణ శర్మ వీ ఎం టాగూర్ ..గాయనీ గాయకులు పాటలు పాడారు.డాక్టర్ హరికుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.డాక్టర్ ఎం కే రాము త్రినాద్ రావు జీవీరావు కీర్తి రెడ్డి వంశీ క్రిష్ణ శ్రీధర్ రెడ్డి దైవజ్ఞ శర్మ అనిత హరి హనుమాండ్ల అరుణ అతిథులుగా హాజరయ్యారు.



జూబ్లీహిల్స్ లోని హోటల్ దసపల్లాలో గురువారం జరిగిన టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ఆత్మీయ సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి బత్తిన రాంకుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. **మేజర్ న్యూస్ కొంపల్లి**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దేశ ప్రధాని నరేంద్ర మోదీని సన్మానిస్తున్న సికింద్రాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి

సూర్య
17 - 5 - 2024 శుక్రవారం

# సోమాలియా బాలిక కడుపులో మూడున్నర కిలోల కణితి

## తొలగించిన కిమ్స్ కడల్స్ వైద్యులు, కుడివైపు మూత్రపిండం కూడా తొలగింపు






హైదరాబాద్,మేజర్ న్యూస్: ఆఫ్రికాలోని సోమాలియా దేశానికి చెందిన ఒక పద్నాలుగేళ్ల బాలిక కడుపులో ఏకంగా 3.7 కిలోల కణితి ఉంది. దాని కారణంగా ఆమె తీవ్రంగా బాధపడుతూ సొంత దేశంలో కొన్ని ఆస్పత్రులకు వెళ్లింది. అక్కడి వైద్యులు సీటీస్కాన్ లాంటి పరీక్షలు చేసి, కణితి ఉందని గుర్తించారు. అయితే అది కుడివైపు మూత్రపిండానికి అతుక్కుని ఉంది. సికింద్రాబాద్లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి వైద్యులు ఆమెకు శస్త్రచికిత్స చేసి, ఊరట కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన చీఫ్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ లాప్రోస్కొపిక్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎం. యోగనాగేందర్ తెలిపారు. సోమాలియాకు చెందిన 14 ఏళ్ల బాలిక తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతోంది. దాంతోపాటు ఆమెకు ఆకలి లేదు. దీంతో సొంత దేశంలో ఆస్పత్రులకు వెళ్లింది. అక్కడ సీటీ స్కాన్ తీసిన వైద్యులు కడుపులో పెద్ద కణితి ఉందని, అయితే రక్తనాళాలకు అతుక్కుని ఉండటంతో ఇక్కడ శస్త్రచికిత్స చేయలేమని చెప్పారు. భారతదేశానికి వెళ్లాలని సూచించారు. అక్కడి నుంచి హైదరాబాద్ వచ్చిన బాలిక తల్లిదండ్రులు ఇక్కడ వివిధ ఆస్పత్రులను సంప్రదించిన తర్వాత సికింద్రాబాద్లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ బాలికకు తగిన పరీక్షలు చేయగా, కుడివైపు మూత్రపిండానికి అతుక్కుని, అక్కడి నుంచి దాదాపు ఉదరభాగం మొత్తం వ్యాపించిన కణితి ఉన్నట్లు తేలింది. దాంతో పీడియాట్రిక్ సర్జన్, పీడియాట్రిక్ యూరాలజిస్టు డాక్టర్ అవినాష్ రెడ్డితో కలిసి మొత్తం బృందం ఈ బాలికకు శస్త్రచికిత్స చేశాము. రక్తనాళాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అత్యంత నేర్పుతో ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. మూత్రపిండానికి అతుక్కుని ఉండటంతో కుడివైపు మూత్రపిండాన్ని సైతం తొలగించాల్సి వచ్చింది. బయటకు తీసిన తర్వాత కణితిని పరీక్షిస్తే,అది ఏకంగా 3.75 కిలోల బరువు ఉంది. బయాప్సీకి పంపగా,అది కేన్సర్ కాదని.. సాధారణ కణితేనని తెలిసింది.ఇప్పుడు ఆ బాలిక కు ఒక మూత్రపిండం మాత్రమే ఉంది. అయినా ఆమె జీవితానికి ఎలాంటి ఢోకా లేదు. అయితే దీర్ఘకాలం పాటు నొప్పి నివారణ మందులు వాడకపోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం మాత్రం అవసరం.ఈ విషయాలన్నింటినీ బాలిక కు, ఆమె తల్లిదండ్రులకు వివరించమని డాక్టర్ ఎం. యోగనాగేందర్ చెప్పారు. ఉదర భాగం మొత్తం ఆక్రమించిన ఇంత పెద్ద కణితిని తీసేసిన తర్వాత ఆ కుటుంబం ఎంతో సంతోషించింది. ఇప్పుడు ఆ బాలిక కూడా ఎంతో ఆనందంగా ఉంది. ఆ కుటుంబ సభ్యులందరూ డాక్టర్ యోగా నాగేందర్, డా. అవినాష్, పీడియాట్రిక్ శస్త్రచికత్స బృందానికి మరియు కిమ్స్ కడల్స్ సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రపంచవ్యాప్తంగా 1 మిలియన్ కు పైగా వ్యాపారులకు శక్తినిచ్చేలా ఉబెర్ ఈట్స్ కు తోడ్పాటు అందించిన ఉబెర్ భారతదేశపు టెక్ బృందం

హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఒక మిలియన్ వ్యాపారులను అధిగమించిన మైలురాయిని ఉబెర్ జరుపుకుంటున్న వేళ, ఈ విజయాన్ని సాధ్యం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారతదేశం లో ఉన్న దాని ఇంజినీరింగ్ టీమ్ సంతోషిస్తుంది. ఉబెర్ ఈట్స్ లోని వ్యాపారులలో రెస్టారెంట్లు, కేఫ్లు, కిరాణా దుకాణాలు మరియు యాప్ ద్వారా కస్టమర్లను చేరుకునే ఇతర సౌకర్యవంతమైన అవుట్లెట్లను కలిగి ఉన్న వారు వున్నారు. ఇండియాకు చెందిన టెక్ టీమ్లు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల వ్యాపారుల నెట్వర్క్కు మద్దతు ఇచ్చేలా ఉబెర్ ఈట్స్ సాంకేతికతను రూపొందించాయి.ఉబెర్ ఈట్స్ ప్రయాణం ఒక దశాబ్దం క్రితం, లాస్ ఏంజిల్స్లో కేవలం కొన్ని రెస్టారెంట్లతో ఉబెర్ ఫ్రెష్ గా ప్రారంభమైంది. అప్పటి నుండి, ఈ వ్యాపారం విశేషమైన వృద్ధి మరియు ఆవిష్కరణలను చూసింది. ప్రస్తుతం , 45 దేశాలలో 6,000 నగరాల్లో ప్రముఖ ఆహార పంపిణీ వేదికగా అభివృద్ధి చెందింది. ఈ స్మారక మైలురాయి ఉబెర్ ఈట్స్ ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను సూచిస్తుంది, అదే సమయంలో వ్యాపార వృద్ధి మరియు పరిణామంలో భారతదేశ ఇంజినీరింగ్ మద్దతు కేంద్రాల పాత్రను కూడా నొక్కి చెబుతుంది. ఈ మైలురాయిపై ఉబర్ ఇంజినీరింగ్ డైరెక్టర్ మరియు ఈట్స్ ఇంజినీరింగ్ హెడ్ జైతీర్థ్ పట్వారీ మాట్లాడుతూ ఈ మైలురాయి ఉబెర్ అంతటా ఉన్న జట్ల కృషికి నిదర్శనం. మా మర్చంట్ టెక్ భారతదేశం నుండి మద్దతు అందిస్తుంది. మా విజయం లో అంతర్భాగమైన వ్యాపారులను సానుకూలంగా ప్రభావితం చేయడానికి మేము చేస్తున్న ప్రయత్నాల పట్ల మేము గర్విస్తున్నాము. భారతదేశంలోని అత్యంత ప్రతిభావంతులైన సాంకేతిక బృందాలు ఫుడ్ డెలివరీ యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించడం తో పాటుగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారులు మరియు కస్టమర్ల జీవితాలను మెరుగుపరుస్తూనే ఉన్నాయని అన్నారు. వ్యాపారులు తమ వ్యాపారాన్ని ప్లాట్ఫారమ్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు వీలుగా, గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఆవిష్కరణలను మాపింగ్ చేయటంలో ఈ బృందం కీలకపాత్ర పోషిస్తోంది. ఈ బృందం చేసిన కొన్ని **ఆవిష్కరణలలో** ... : మెనూ రీడర్: ఉబెర్ ఈట్స్ మార్కెట్ప్లేస్లో రెస్టారెంట్ మెనులను సజావుగా ఆన్బోర్డ్ చేయడానికి అధునాతన కంప్యూటర్ విజన్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శక్తితో కూడిన ఫీచర్ ఇది . కోవిడ్ మహమ్మారి సమయంలో ఇది చాలా కీలకమైనది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న లక్షలాది రెస్టారెంట్లు ప్రజలు ఇంటి లోపల ఉండిపోయినప్పటికీ వ్యాపారాన్ని కొనసాగించటానికి తోడ్పడింది.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలోచన- మన కర్తవ్యంపై సమీక్ష సమావేశం

### ఈ నెల 17న ట్యాంక్ బండ్ పై జరిగే ఆరాధన మహోత్సవం విజయవంతం చేద్దాం-రాయ బండి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సామాజిక విప్లవకారుడు, సంఘసంస్కర్త,కాలజ్ఞాన సృష్టికర్త, మూఢనమ్మకాలను తరిమికొట్టిన మహానుభావుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి అని కవి, సీనియర్ జర్నలిస్టు ఇంద్రవెల్లి రమేష్, వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి లు కొనియాడారు. గురువారామ్ బ్రహ్మంగారి ఆలోచన -- మన కర్తవ్యం అనే అంశంపై కొత్తపేట వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యాలయంలో సమావేశం రాయబండి పాండురంగ చారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ అంటరానితనం తీవ్రంగా అమలవుతున్నా ఆ రోజుల్లో కుల మత వర్గా వర్ణాలకు అతీతంగా జ్ఞానాన్ని బోధించిన మహా జ్ఞాని అని, బ్రహ్మంగారు స్త్రీ జాతిపక్షపాతి అని సమాజంలోని మూఢనమ్మకాల విశ్వాసాలను ఖండిస్తూ సమాజంలో మార్పు కోసం 450 సంవత్సరాల క్రితమే పోరాడాలని ఆయన చెప్పినవన్నీ ముందుచూపుతో కాలజ్ఞానం రాశాడని ఈనాటికీ నిజమవుతున్నాయని అన్నారు.కొత్త అధ్యాయాన్ని సృష్టించిన చైతన్య మూర్తి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి అని కొనియాడారు. అదేవిధంగా ట్యాంక్ బండి పై ఉన్న బ్రహ్మంగారి విగ్రహం దగ్గర ఈనెల 17వ తేదీన బ్రహ్మంగారి ఆరాధన కార్యక్రమం జరుగుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ హాజరై ఆయన ఆశయాలను



సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందని పాండురంగ చారి పిలుపునిచారు. ఈ సమావేశంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మారోజు సునీల్ కుమార్, వర్కర్స్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వి రాములు, వర్కర్స్ పార్టీ నాయకులు బడే అజయ్ కుమార్, కృష్ణమాచారి, శ్యాంసుందర్, సోమేశ్వరరావు, శ్రీకాంతాచారి, విజయలక్ష్మి, వరలక్ష్మి, రాజేశ్వరరావు,వెంకట్ రెడ్డి,పాండురంగ చారి, అన్నదానం భాస్కర్, లింగాచారి,వెంకటాచారి,,శివతేజ బాబు, శ్రీనివాస్, చల్లా వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చల్లగా



మండే వేసవిలో వాహనదారులకు పాదా చారులకు చల్లని నీడ నిచ్చే పరదాను అందించిన దాత ఎవరో గ్రేట్ కదా.సిటీ లైట్స్ బాటా సికింద్రాబాద్ లో ఈ సీన్ మేజర్ న్యూస్ కు చిక్కింది.:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## నూతన పరిశోధనాభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన డబ్ల్యుఎస్ ఆడియాలజీ

### ప్రారంభించిన జయేష్ రంజన్ ఐ.ఏ.ఎస్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వినికిడి సహాయ పరిశ్రమలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న డబ్ల్యుఎస్ ఆడియాలజీ హైదరాబాద్లో తన నూతన పరిశోధనాభివృద్ధి (రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్) కేంద్రాన్ని ప్రారంభించింది. కంపెనీ విస్తరణలో భారత్లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, భారతదేశ జనాభాలో 6.3% మంది గణనీయమైన శ్రవణ నష్టంతో బాధపడుతున్నా రు. ప్రపంచవ్యాప్తంగా, 1.6 బిలియన్లకు పైగా వ్యక్తులు ఏదో ఒక రకమైన వినికిడి లోపంతో బాధపడుతున్నారు అయితే 20శాతం కంటే తక్కువ మందికి అవసరమైన వినికిడి సాధనాలు అందుబాటులో ఉన్నాయి. **ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ లీడర్షిప్.** హైదరాబాద్ పరిశోధనాభివృద్ధి కేంద్రం తమ నెట్వర్క్లో ఎంతో కీలకమైనదని, వినియోగదారు అనుభవాలు, ఫలితాలను గణనీ యంగా మెరుగుపరచడానికి అత్యాధునిక సాంకేతికతలతో తమ ఉత్పత్తి అభివృద్ధిని మెరుగుపరుస్తుందదని అని డబ్ల్యుఎస్ ఆడియాలజీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ జోర్గ్ బ్రాండ్ట్ అన్నారు. హైదరాబాద్లో కొత్త హబ్ కేవలం మౌలిక సదుపాయాలపై పెట్టుబడి మాత్రమే కాదని, ఇది టాలెంట్ డెవలప్మెంట్,రీసెర్చ్ స్థానిక సంస్థలతో సహకారం కోసం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. వినికిడి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో తాము మార్గనిర్దేశం చేయాలనుకుంటున్నామని అన్నారు. స్థానిక, ప్రపంచ అవసరాలు తీర్చేలా పరిశోధనా భివృద్ధి కేంద్రం వినికిడి పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి స్థానిక మార్కెట్ అవసరాలతో ప్రపంచ సాంకేతిక ధోరణులను సమతుల్యం చేయడానికి అనుగుణంగా తీర్చిదిద్దు తున్నామ న్నారు. 250 మందికి పైగా ఇంజనీర్ల సామర్థ్యంతో ఈ కేంద్రాన్ని తీర్చిద్దిద్దామన్నారు.స్థానికంగా ఉన్న ప్రతిభకు, అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను ఉపయోగించడం, వినియోగదారు అవసరాలకు మరింత సూక్ష్మంగా గుర్తించి సరి చేయడానికి, వినికిడి సంరక్షణ నిపుణుల కోసం వర్క్ఫ్లోలను ఆప్టిమైజ్ చేయడం, రోగి పరస్పర చర్యలను క్రమబద్ధీకరించడం, వినూత్న విధానాలను అన్వేషించడం తదితర కీలక అంశాలపై దృష్టి సారిస్తున్నామన్నారు.

## ఘనంగా జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు

### పలువురికి పండ్లు పంపిణీ చెసిన జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు



నల్లకుంట, మేజర్ న్యూస్: సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి.జన్మదినాన్ని పురస్కరించుకుని జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కుటుంబ సమేతంగా పలు విశేష పూజలు నిర్వహించారు.సంప్రదాయబద్ధంగా అర్చనలు జరిపారు.పలువురికి ఉచితంగా పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కట్టెల నర్సింగ్ రావు మాట్లాడుతూ ఎదురుగా ఆకలితో ఉన్న వ్యక్తి కనబడితే మొదట వారి ఆకలి తీర్చిన తరువాతనే తన ఆకలిని తీర్చుకునే ప్రయత్నం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు.సాయంత్రం జరిగిన కెక్ కటింగ్ సంబరాలు అంబరాన్నంటాయి.పలువురు పుర, నగర ప్రముఖులు, బంధువులు, స్నేహితులు ఫోన్లు, వాట్సాప్ మేసేజ్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# భారీ విస్తరణకు శ్రీకారం చుట్టిన దీసవాలా రబ్బర్ ఇండస్ట్రీస్




హైదరాబాద్,మేజర్ న్యూస్ : అత్యున్నత నాణ్యత కలిగిన రబ్బరు సీలింగ్ రింగ్లు, రబ్బరు గ్యాస్కెట్లు మరియు ఇతర రబ్బరు ఉత్పత్తుల తయారీలో అగ్రగామిగా ఉన్న దీసవాలా రబ్బర్ ఇండస్ట్రీస్ తన వ్యూహాత్మక వృద్ధి పథంలో భాగంగా గణనీయమైన విస్తరణను ప్రకటించింది. హైదరాబాద్లోని మేడ్చల్ సమీపంలోని కాళ్లకల్లో 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో కంపెనీ తమ 4వ తయారీ యూనిట్ను ఏర్పాటు చేసింది. ఈ సదుపాయం అత్యాధునిక యంత్రాలు,ల్యాబ్ టెస్టింగ్ సదుపాయాన్ని కలిగి ఉంది, ఇది ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 7-8 టన్నుల నుండి రోజుకు 25 టన్నులకు పెంచుతుంది. అదనంగా, కంపెనీ ప్రక్కనే ఉన్న యూనిట్ను కొనుగోలు చేసింది, ఇది 2025 నాటికి కార్యకలాపాలు నిర్వహించటానికి అందుబాటులోకి రానుంది. 1996లో హునేద్,షబ్బర్ దీసవాలాచే స్థాపించబడిన దీసవాలా రబ్బర్ ఇండస్ట్రీస్ ఎల్లప్పుడూ ప్రపంచ మౌలిక సదుపాయాల కోసం సాంకేతికంగా వినూత్నమైన, అనుకూలీకరించిన రబ్బరు పరిష్కారాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. రోడ్డు మరియు వంతెన ప్రాజెక్టుల కోసం ఎలాస్టోమెరిక్ బేరింగ్ ప్యాడ్లు, రియల్ ఎస్టేట్ కోసం రబ్బరు స్పీడ్ బ్రేకర్లు, డక్టైల్ ఐరన్ కోసం పైప్ గ్యాస్కెట్లు, కాంక్రీట్ పైపుల తయారీదారులు, ఆటోమొబైల్, విమానయానం పారిశ్రామిక ఉపయోగం కోసం రబ్బరు ఎక్స్ట్రూషన్ ప్రొఫైల్లు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అప్లికేషన్ల కోసం విస్తరణ జాయింట్లు, రైల్వే ట్రాక్ ప్రాజెక్ట్ల కోసం రైల్ ప్యాడ్లు ఫార్మాస్యూ టికల్ పరిశ్రమ కోసం సిలికాన్ ఉత్పత్తులు కంపెనీ అందిస్తుంది. కంపెనీకి హైదరాబాద్లోని బాలా నగర్లో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా 3 తయారీ యూనిట్లు ఉన్నాయి.దీసవాలా రబ్బర్ ఇండస్ట్రీస్ కో-ఫౌండర్,మేనేజింగ్ డైరెక్టర్ హునేద్ దీసవాలా మాట్లాడుతూ , భారతదేశం ప్రపంచంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా ప్రయాణాన్ని ప్రారంభించినందున, రైలు, రోడ్డు, విమానయానం మరియు ఇతర ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్లలో పెట్టుబడులు మరింత ఊపందుకున్నాయి. దీసవాలా రబ్బర్ ఈ ప్రతి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులో అవసరమైన ఉత్పత్తులను తయారుచేస్తుంది మరియు ఇన్ఫ్రా-డెవలప్మెంట్లో మెగా బూస్ట్ మాకు ఎదగడానికి అద్భుతమైన అవకాశాన్ని అందిస్తుంది, అంతేకాకుండా, భారత ప్రభుత్వం హర్ ఘర్ నల్ మిషన్ను ప్రారంభించింది, దీనికి దేశవ్యాప్తంగా నీటి పైప్లైన్ల యొక్క భారీ నెట్వర్క్ను ఏర్పాటు చేయడం అవసరం. పైప్ సీల్స్ ఉపయోగించే మా రబ్బరు పట్టీలు ఈ ప్రాజెక్ట్ యొక్క విజయవంతమైన అమలు కోసం కీలకమైనవి. ప్రస్తుత విస్తరణ అంతర్జాతీయ ప్రమాణాల ఉత్పత్తులను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతను నొక్కి చెబుతుంది, అదే సమయంలో మా కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను అనుకూలీకరించడం తీర్చడమూ సాధ్యమవుతుంది అని అన్నారు.

# 45 రోజుల పసికందులో యోని అట్రేసియా అరుదైన శస్త్రచికిత్స,

## విజయవంతంగా నిర్వహించిన మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్ వైద్యులు





హైదరాబాద్, మేజర్ న్యూస్ : నాలుగు రోజులగా పొత్తికడుపు వాపు వాంతుల తో బాధపడుతున్న 45 రోజుల పసికందును మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్కు తీసుకువచ్చారు. అక్కడ డాక్టర్ మధు మోహన్ రెడ్డి - సీనియర్ పీడియాట్రిక్ సర్జన్ ని సంప్రదించారు. శిశువుకి తగిన పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆ పరీక్షలలో శిశువు మూత్ర వ్యవస్థ వెన్నెముకతో సమస్యలు, ఆమె జననేంద్రియ ప్రాంతానికి సంబంధించిన సమస్య లు వెల్లడైంది. శిశువుకు యోని తెరవకుండా, కాళ్ల మధ్య భాగంలో మాత్రమే ఓపెనింగ్ ఉన్నట్లు కనుగొనబడింది. ఈ పరిస్థితిని యోని అట్రేసియా అని పిలుస్తారు. ఆమె పాయువు ముందు వైపు అసాధారణ స్థితిలో ఉన్నట్లు నిర్ధారించి, పాప కిడ్నీని మూత్రాశయంతో కలిపే ట్యూబ్లలో సమస్యలు ఉన్నాయని, దీని వల్ల కిడ్నీలు మూత్ర వ్యవస్థలో వాపు ఏర్పడిందని పరీక్షల్లో తేలడంతో అదనంగా, ఆమె పొత్తికడుపు యొక్క స్కాన్ వెన్నెముక అసాధారణతలతో పాటు ఆమె కటిలో ద్రవం పేరుకుపోయినట్లు సూచించింది. శిశువు యొక్క గుండె పనితీరు మాత్రం బాగున్నది. ఈ సమస్యలను పరిష్కరించడానికి, శిశువుకు రెండు విధానాలు ఉన్నాయి. మొదట ఆమె తన మూత్రాశయం (సిస్టోస్కోపీ) పరీక్షించడానికి ఒక చిన్న కెమెరాను ఉపయోగించబడింది. ఆ తర్వాత అనస్థీషియా కింద లాపరోటమీ అనే సర్జరీ చేశారు. ఆమె యోని ప్రాంతం యొక్క పునర్నిర్మాణంతో పాటు ఆమె యోని వెనుక భాగంలో కొత్త ఓపెనింగ్ సృష్టించబడింది,అనంతరం యోని లోపల పేరుకు పోయిన ద్రవము పూర్తిగా పొడిబారిపోయింది. ఈ యొక్క అరుదైన సర్జరీకి 5 గంటల సమయం పట్టింది. శస్త్రచికిత్స విజయవంతమైంది, ఎటువంటి సమస్యలు లేవు. అనంతరం డాక్టర్ మధు మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టినప్పుడు కొన్ని నెలలు వరకు శిశువు యోని ద్వారా ద్రవము కారిపోతుంది, కానీ ఈ పాపకు యోని రంధ్రం లేని కారణంగా ద్రవము అంత యోని లో ఉండటం వల్ల ఆమె పొట్ట భాగము పెద్దగా అయ్యి దానివల్ల పాపకు కడుపులో నొప్పి, కిడ్నీలు,ఇతర భాగాల ను నొక్కడం జరుగుతుంది. దానివల్ల కిడ్నీల పనితీరు పాడవడం, మూత్రం ఇన్ఫెక్షన్ మొదలైన సమస్యలతో బాధపడుతుంది. సరైన సమయంలో రావడం శిశువుకి తగిన పరీక్షలు చేయడం వాటిల్లో మనకి యోని రంధ్రం లేదు అని గుర్తించడం జరిగింది అన్నారు. తల్లిదండ్రులకి శిశువు యొక్క సమస్యను వివరించడం తో వారు చికిత్సకి అంగీకరించినట్లు తెలిపారు. ఈ యొక్క సర్జరీ గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి సహకారంతో ఖచ్చితత్వంతో 2.5 సెంటిమీటర్స్ లో యోని యొక్క పునర్నిర్మాణ శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించడం జరిగింది అని అన్నారు. అనంతరం శిశువు తల్లి తండ్రులు మాట్లాడుతూ, అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్, నర్సింగ్ సిబ్బంది కలిగిన మెడికవర్ ఉమన్, చైల్డ్ హాస్పిటల్స్ వల్లనే ఈ రోజు మా పాపని కాపాడుకోగలిగామన్నారు. డాక్టర్ మధు మోహన్ రెడ్డి కి, డాక్టర్ జనార్ధనరెడ్డి కృతజ్ఞతలు చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో నియోనో టాలజీ, పీడియాట్రిక్స్ విభాగం అధిపతి డాక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ మధు మోహన్ రెడ్డి, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ వరలక్ష్మి ,సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషన్ డాక్టర్ జనార్దన్ రెడ్డి ,అనస్థీషియాలజీ విభాగం డాక్టర్ సంధ్య, హర్షిత పాల్గొన్నారు .

# సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నామని, దశలవారీగా ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 వ డివిజన్ వాసి అరుణ మర్యాద పూర్వకంగా కలిసి, తమ సమస్యని విన్నవించుకోడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన కే ఎస్.ఆర్, సమస్యని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



## దేవాలయాల అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి : మేయర్

**మొదటి పేజి తరువాయి :** ఆంజనేయస్వామి దేవాలయం మొదటి వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారికి పారాయణ సభ్యులు, భక్తులు సమర్పించిన గధా సహిత వామ హస్తంను మేయర్ దంపతులకు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ యాదవ్, 12వ డివిజన్ సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి, వెంకటేష్,బట్ట మురళి, గోల్కొండ శ్రీను, గంగాధర్, చంద్రమౌళి, ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ నెంబర్ 15లో వర్ష బీభత్సానికి కూలిన చెట్టు

### సహాయక చర్యలతో సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ మహాలక్ష్మి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గాలి దుమారం, వర్షం బీభత్సానికి హిమాయత్ నగర్ లో గురువారం చెట్టు కూలింది. విషయం తెలిసిన కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. పరిస్థితి తీవ్రతను గుర్తించి వెంటనే డి ఆర్ ఎఫ్, పోలీస్, ఎలక్ట్రికల్ విభాగాలకు ఫోన్ చేసి అధికారులను రప్పించారు. విరిగిన చెట్టు భాగాలను అక్కడి నుంచి తొలగించి పరిస్థితులను చక్కదిద్దారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం, ప్రమాదాలు జరగకపోవడం అదృష్టంగా భావించారు. దాదాపు 30 ఏళ్ల వయసున్న చెట్టు కూలడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే స్పందించిన అధికారులకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్యకర్తలతో కలిసి డివిజన్లో ప్రమాదాలు సంభవించే ప్రాంతాలను కలియతిరిగి, ప్రజలను అప్రమత్తం చేశారు. విద్యుత్ స్తంభాలకు పెద్దలు, పిల్లలు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతేనే బయటకు రావాలి తప్ప వృధాగా రావద్దని హెచ్చరించారు. సివరేజ్ అధికారులకు మ్యాన్ హోల్స్ మూతలను జాగ్రత్తగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అనుకోకుండా కురిసిన గాలివాన ప్రజలను ఆందోళనకు గురిచేసిందని పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 32వ డివిజన్ అధ్యక్షులు పి.ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన 32వ డివిజన్ లోని నీటి పైప్ లైన్ సమస్య గురించి కే. ఎస్.ఆర్ కి చెప్పడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన కే.ఎస్.ఆర్ త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్న, రాజీవ్ గృహకల్ప వాసులు రాజు, ప్రసాద్, పంతులు పాల్గొన్నారు.

## ఎం .ఎస్ ధోనిని తమ బ్రాండ్ అంబాసిడర్గా ఎంపిక చేసిన బయో అగ్రి ఇన్పుట్స్ బ్రాండ్ అయిన ఇనెరా




సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఇనెరా- వ్యవసాయ జీవశాస్త్రాలను అభివృద్ధి చేస్తున్న సుదీర్ఘ అనుభవం గల అర్ అండ్ డి బయోసైన్స్ సంస్థ, ఎంఎస్ ధోనిని తమ బ్రాండ్ అంబాసిడర్గా ప్రకటించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా, దీని ప్రజలలో ' సుస్థిరమైన వ్యవసాయ బయో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా వ్యవసాయ పరివర్తనకు మద్దతును అందిస్తారనీ సంస్థ పేర్కొంది. ఈ సంద్భంగా స్పందించిన ధోని మాట్లాడుతూ రసాయన రహిత వ్యవసాయం సాదించడం ఇనెరా ఉత్పతులు యొక్క లక్ష్యం ఇనెరా తో పాటు నేను కుడా ఈ మార్పు కోసం పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.వ్యవసాయం ఎల్లప్పుడూ తన మనసుకు దగ్గరగా ఉంటుందనీ మరియు ఇనెరా అందించే గొప్ప పనితీరు గల ఉత్పత్తులను ఉపయోగించి ప్రగతిశీల వ్యవసాయ పద్దతులను అవలంబించేలా నేను లక్షలాది మంది రైతులకు స్ఫూర్తినిచ్చేందుకు ఎదురు చూస్తున్నాను. అని ఆయన అన్నారు.

# అంతా మా ఇష్టం అంటున్న ఇసుక మాఫియా..!

- పట్టపగలు యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- పోలీస్ స్టేషన్, రెవెన్యూ కార్యాలయం, కూతవేటు దూరంలో ఇసుక అక్రమ రవాణా
- సమాచారం ఇచ్చిన వారి పేర్లను బహిర్గతం చేస్తున్న అధికారులు







చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – పగలు రాత్రి అనే తేడా లేకుండా చంద్రుగొండ మండలం లోని సీతాయిగూడెం, తిప్పనపల్లి, సత్యనారాయణపురం, రేపల్లెవాడ, గానుగపాడు, గ్రామాల సరిహద్దులో ఉన్న ఎదుళ్ళ వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. గురువారం పోలీస్ స్టేషన్, తహశీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో పట్ట పగలు ఇసుక అక్రమ రవాణా చేస్తున్న కూడా అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు ఆరోపణలకు తావిస్తుంది. అధికారులు సైతం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంతో ఇసుక మాఫియా ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుంది. ఎవరైనా సామాన్యులు కింద స్థాయి అధికారులకు సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచాల్సిన అధికారులు. ఫలానా వారు ఫోన్ చేశారని బహిర్గతం చేస్తూ ఇసుక మాఫియాకు సమాచారం ఇవ్వడంతో సమాచారం ఇచ్చిన వ్యక్తిపై ఇసుక మాఫియా దాడి చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. గతంలో మీడియాపై సైతం దాడులు చేసి వారిపైనే అక్రమ కేసులు పెట్టిన సందర్భాలు కూడా మండల పరిధిలో చోటుచేసుకున్నాయి. ఇంత జరుగుతున్న కూడా కనీసం ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోకపోవడం పై ఇసుక మాఫియా నుంచి భారీగానే ముడుపులు అంది ఉంటాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ల సాయంతో ఇసుక తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్ ఇసుక ధర రూ 4000 నుంచి రూ 5, 500 వరకు విక్రయిస్తున్నారు. రోజంతా ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తూ వాగులో ఎక్కడపడితే అక్కడ గోతులు తీయడంతో భూగర్భ జలాలు అడుగంటుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల వాగులో నీళ్లు లేక రైతులు, గ్రామస్తులు, మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇసుక మాఫియా వల్ల పూర్తిగా భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదంతో పాటు వర్షాకాలంలో గోతుల్లో వర్షపు నీళ్ళు నిండి రైతులు, మూగజీవాలు, సైతం ప్రమాదానికి గురై అవకాశాలు ఉన్నాయని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక చొరవ చూపించి ఇసుక మాఫియా పై చర్యలు తీసుకొని భూగర్భ జలాలు పెంపొందడానికి కృషి చేయాలని కోరుకుంటున్నారు.

## డెంగ్యూ నివారణ మనందరి బాధ్యత





చర్ల, సూర్య (మేజర్ న్యూస్) – జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని కొయ్యూరు, సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం డెంగ్యూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.వైద్య సిబ్బంది గ్రామస్తులకు డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా హోమియోపతి వైద్యురాలు డాక్టర్ పూజ మాట్లాడుతూ గృహాల ఆవరణల్లో దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలని, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. కిటికీలు, గుమ్మాలకు జాలీలు కట్టుకోవాలని నిద్రించేటప్పుడు దోమ తెరలు తప్పనిసరిగా వాడాలని సూచించారు. ప్రతీ మంగళవారం, శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పి.హెచ్.సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి, సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు,హెచ్ఈఓ వేణుగోపాల కృష్ణ, హెల్త్ సూపర్వైజర్ ఎంవిఆర్ ప్రసాద్, మలేరియా టెక్నికల్ సూపర్వైజర్ రామకృష్ణ, సత్యనారాయణపురం డిపిఎంఓ చింత సత్యనారాయణ, పి.హెచ్.ఎన్.ఓ పద్మావతి,హెచ్.ఈ ఓ బాబూరావు, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచంలో ఎక్కువ మరణాలకు కారణం అత్యంత చిన్న కీటకం దోమ

-వైద్య అధికారి డాక్టర్ కందుల దినేష్



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య, ఐసిడిఎస్ సిబ్బంది తో టేకులపల్లి లో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఇప్పటికీ ప్రపంచంలో ఎక్కువమంది మరణానికి కారణం అవుతున్నది అత్యంత చిన్న కీటకం దోమ అని అన్నారు. దోమల వృద్ధికి అనుకూలమైన అపరిశుభ్రమైన పారిశుద్ధ్య పరిస్థితులు మానవుడే కల్పిస్తున్నాడని దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మెలగాలన్నారు. గ్రామంలోని ప్రతీ ఇల్లు ప్రతీ వీధి అత్యంత పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి నీటి నిల్వలు లేకుండా చేసుకుని ప్రతి మంగళవారం శుక్రవారం విధిగా డ్రైడే పాటిస్తూ దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని కోరారు. ఆడ ఎడిస్ఈజిప్టై అనే దోమ కుట్టడం ద్వారా వచ్చే ఈ డెంగ్యూ వ్యాధి తీవ్రమైన జ్వరం తలనొప్పి కనుగుడ్డు వెనుక భాగంలో తీవ్రమైన నొప్పి కండరాలు, ఎముకలు, కీళ్లల్లోనొప్పులు ఒంటి మీద దద్దుర్లు వాంతులు వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. నిర్లక్ష్యం చేసినట్లయితే డెంగ్యూ హేమరేజ్ ఫీవర్ లో ముక్కులో నుండి పండ్ల చిగుళ్లలో నుండి రక్తస్రావం, రక్తస్రావంతో కూడిన మలమూత్రంలు ఉంటాయని కాబట్టి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్దేశించిన దినాలలో డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు టీ హబ్ ద్వారా ఉచితంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగు బండి వెంకటేశ్వర్లు, గుజ్జ విజయ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనురాధ, సక్కుబాయి, ఏఎన్ఎం లు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలు పరిష్కరించండి మహాప్రభో...?

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతమైనటువంటి పెద్ద బజార్, చిన్న బజార్ ఏరియాల్లో ఉన్న సమస్యలపై కొత్తగూడెం వ్యాపారస్తుల సంక్షేమ సంఘాలు గురువారం మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయ స్వామిని గురువారం మర్యదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ క్రమంలో ప్రతిరోజు ప్రజలు పెద్ద బజార్, చిన్న బజార్ లలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు అదేవిధంగా సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఇందులో ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీ , ఎలక్ట్రికల్ పోల్స్ , సులభం కాంప్లెక్స్ , రైతు బజార్ లో పార్కింగ్ వివిధ సమస్యలపై చర్చించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ తప్పకుండా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో కంభంపాటి దుర్గా ప్రసాద్, మొరిశెట్టి భవాని ప్రసాద్, పల్లపోతు వాసు, అబిద్, కూర శ్రీధర్, ముక్కా మధు,అనూప్ ఖండేల్వాల్,బోగా ప్రేమ్ కుమార్, మనీష్ కుమార్ అగర్వాల్, పల్లపోతు సాయి, మొరిశెట్టి అనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐ పార్టీలో చేరికల పరంపర



కొత్తగూడెంటౌన్,సూర్య(మేజర్ న్యూస్) – కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతుంది. గురువారం సిపిఐ జిల్లా కార్యాలయంలో రామాంజనేయ కాలనీకి చెందిన భాషీర్,యాకూబ్, జహేద్, యాకూబ్ కాన్, మాగ్బుల్, షరీఫ్ వారితో పాటు 20 కుటుంబాలు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సమక్షంలో సిపిఐలో చేరారు. కొత్తగూడెం నియోజవర్గ అభివృద్ధి కోసం శాసన సభ్యులు చేస్తున్న కృషికి ఆయనకు తోడుగా నిలవలనే ఉద్దేశ్యంతో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సారధ్యంలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళి,భూక్యా దస్రు, సిపిఐ వార్డు కౌన్సిలర్ యూసుఫ్,లింగేశ్,ఉన్నారు.



# దండకారణ్యంలో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

## తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతల ప్రకటన



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దండకారణ్యంలో జరుగుతున్న ఆదివాసీల మారణ హోమాన్ని నిరసిస్తూ ,ఆపరేషన్ కాగార్ ను వెంటనే నిలిపివేయాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ లక్ష్మణ్ గడ్డం నారాయణరావులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదర్గూడా, ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.. దండకారణ్యం లో జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ మరణ హోమాన్ని నిరసిస్తూ ఈనెల 18న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహిరంగ సభను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 2005 నుంచి ఈ భయానక మారణ హోమం నిరాటంకంగా కొనసాగుతూనే ఉందని వాపోయారు. ఈ నాలుగు నెలల కాలంలో 180 మంది ఆదివాసీలను కేంద్ర ప్రభుత్వం ఎన్కౌంటర్ల పేరుతో హతమార్చడం సిగ్గుచేటు అన్నారు. 290 పారామీటర్ క్యాంపు లతో బస్తరు మొత్తాన్ని బందీ ఖానాగా మార్చారని ఆవేదన చెందారు.అక్కడి బిజెపి ప్రభుత్వం చర్చలకు సిద్ధమంటూనే సంపద తరలింపు పై షరతు విధించడం హాస్యాస్పదమని అన్నారు. ఇప్పటివరకు జరిగిన అన్ని బూటకపు ఎన్కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగారకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఆదివాసీలపై ప్రభుత్వం జరువుతున్న యుద్ధానికి నిరసనగా ఈ సభను నిర్వహిస్తున్నామని చెప్పారు. తమ ప్రాణాలకు ఏదైనా హాని జరిగితే రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో నిర్వహిస్తున్న ఈ సభను ప్రజలు అశేషంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలువునిచ్చారు. అనంతరం మహాసభకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ప్రజా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు జాన్, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం అధ్యక్షులు చంద్రమౌళి, హైదరాబాద్ జిల్లా సభ్యులు శ్యామల రావు, అమరుల భూమి పుత్రుల కమిటీ సహాయ కార్యదర్శి భవాని తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : నాణ్యమైన క్వాలిటీతో వినియోగదారుల్ని ఆకర్షించి వారి మన్ననలు పొందాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు గురువారం గాజులరామారం, బాలాజీ లే ఔట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అక్షయ సెలెక్షన్స్ క్లాత్ స్టోర్ ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందుబాటు ధరల్లో నాణ్యమైన దుస్తులను ప్రజలకు అందించి, వ్యాపారంలో ముందుకు సాగాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు చిలుక శ్రీనివాస్, నిర్వాహకులు సుజాత, శివ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలకు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆహ్వానించారు. గురువారం ప్రగతి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరు కృాఎష్ణమూర్తి కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజేందర్, వీరమల్లి జనార్ధన్, కోశాధికారి పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మురళి, కల్చరల్ సెక్రెటరీ అల్లాడి మహేష్ పాల్గొన్నారు.

## డీజీసీ ద్వారా 192 కేసులకు సంబంధించి రూ.5,93,29,772/- విడుదల

- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వెల్లడి
- డి జి సి కి 201 కేసులు సిఫారసు




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 201 కేసులలో 50 వేల రూపాయలు మించి ఆధారాలు లేని రూ.8,48,65,710/- నగదుకు సంబందించి జిల్లా గ్రీవెన్స్ కమిటీకి సిఫారసు చేయగా, 192 కేసులకు సంబంధించి రూ.5,93,29,772/- డిజిసి ద్వారా విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. జిల్లాలో ఆధారాలు లేకుండా 50 వేల రూపాయలు మించి నగదును తీసుకెళ్తున్న 201 మంది వ్యక్తుల నుండి వివిధ ఎన్ఫోర్స్మెంట్ బృాఎందాలు సీజ్ చేసి డిజిసి కి సిఫారసు చేసిన రూ.8,48,65,710/- లలో ఇప్పటివరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీ లో సరియైన ఆధారాలు సమర్పించిన 192 మందికి సంబంధించిన 5,93,29,772/- రూపాయల నగదు విడుదల చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన నగదులో 10 లక్షలకు మించి పట్టుబడిన 6 కేసులకు సంబంధించి రూ 1,88,86,938/- ఆదాయ పన్ను, కమర్షియల్ టాక్స్ శాఖలకు రెఫెర్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా 3 కేసులలో రూ.66,49,000/- ఆదాయపన్ను శాఖ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.సికింద్రాబాద్ అసెంబ్లీ కంటోన్మెంట్ కు సంబంధించి 11 కేసులలో సీజ్ చేసి డీజీసీ కి సిఫారసు చేసిన 52,84,015/- రూపాయల విలువగల నగదు, ఇతర వస్తువులలో ఇప్పటి వరకు జిల్లా గ్రీవెన్స్ కమిటీ లో సరైన ఆధారాలు చూపిన 9 మందికి 26,03,855/- రూపాయల విలువ గల నగదు, ఇతర వస్తువులు విడుదల చేసినట్లు తెలిపారు. రెండు కేసులకు సంబంధించి రూ.26,80,160/- నగదు ఆదాయపన్ను శాఖ కు రెఫర్ చేసినట్టు డిఈఓ తెలిపారు.

## పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ లో పాల్గొన్న డాక్టర్.కే.వీ.రమణా చారి / డాక్టర్ ఎన్.గోపీ పుస్తక రచయిత రఘురాం శైలజా మిత్ర ఉషా గాయత్రి పాల్గొన్నారు. :
**ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ను కలిసిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రగతి నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు గురువారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని వారి ఆధ్వర్యంలో నిర్వస్తున్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరు కృాఎష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రాజేందర్, వీరమల్లి జనార్ధన్, కోశాధికారి పవన్ కుమార్, జాయింట్ సెక్రెటరీ మురళి, కల్చరల్ సెక్రెటరీ అల్లాడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### సాయి బాబా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**- ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ,టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: సాయిబాబా ఆశీస్సులు అందరి మీద ఉండాలని ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు గురువారం సాయిబాబా ప్రసాదాన్ని నాగోల్ లోని తన నివాసంలో అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ సాయి బాబా మానవాళికి ప్రత్యేక సందేశాలు అందించి జీవిత సారాశాన్ని నేర్పిన గురువులని అన్నారు. గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని అందరికీ పంచడం జరిగిందని, సాయి బాబా ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఉప్పల స్వప్న, ఉప్పల సాయి కిరణ్ గుప్త ,ఉప్పల సాయి తేజ గుప్త పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072